మినీ కథ

# నేటికథ

-కె. తాయారమ్మ

మణ్యం మాస్టారికి రాను రాను స్కూల్ అంటే వినుగు పుడుతోంది.

తనెందు కిలా మారిపోతున్నాడు? విద్యార్థులలో నిర్లక్ష్యభావమా? లేక తన వృత్తిమీద తనకే నమ్మకం లేకా?

తను ఈ ముప్పై ఏళ్ళ సర్వీసులోనూ ఎందర్నో తీర్చిదిద్దాడు. వాళ్ళంత ఇప్పుడు మంచి పొజిషన్లలో ఉన్నారు. ఇంతవరకూ తాను కొట్టినా, తిట్టినా ఎవరూ తనని ఏమీ అనలేదు.

కాని ఈ కాలం వేరు. పిల్లల్ని ఏమీ అనకూడదు. వాళ్ళు మానసికంగా ఏవిధంగానూ దెబ్బతినకూడదు.

ఆయన కళ్ళలో యామిని మెదిలింది. యామిని తొమ్మిదవ తరగతి చదువుతోంది. యామినంటే రాత్రి. పేరుకు తగినట్టే క్లాసులో వెనక బెంచీలో కూచుని నిద్రపోతూ ఉంటుంది.

ఎన్నోసార్లు మందలించారు మాస్టారు. అయినా వినలేదు యామిని. అందరు మేస్టార్లూ ఇదే గొడవ.

మణ్యం మేస్టారు ఆలోచనలో పడ్డారు.

"యామినీ అసలు నువ్వు స్కూల్‌కి ఎందుకు వస్తున్నట్టు?" కోపంతో రెండు, మూడుసార్లు ప్రశ్నించారు మాస్టారు.

"అమ్మా, నాన్నా తిడతారు. అందుకు వస్తున్నాను." నెమ్మదిగా చెప్పింది.

రోజులు దొర్లిపోతున్నాయి.

యామినిని ఎలా మార్చాలో బోధపడడంలేదు మాస్టారికి.

తరువాత క్లాసులో ఎందరో పిల్లలు చెప్పారు తల్లిదండ్రులకి యామిని ఒక్కర్తే పిల్లట, ఎంతో ముద్దుగా పెంచుకుంటున్నారట. ఎలాగైనా పిల్లకి చదువు రావాలని అలా బడికి మాత్రం పంపిస్తున్నారని.

యామిని ప్రవర్తనలో మార్పు లేదు.

వెనక బెంచీలో యామిని, స్పందన మాత్రమే కూర్చుంటారు. స్పందన మాత్రం బుద్ధిగా చదువుకుంటుంది. కాని అల్లరి మాత్రం బాగా చేస్తుంది. చదువులో బుద్ధి ప్రవర్తనలో లేదు.

"యామినీ ఓసారి స్కూల్‌కి మీ నాన్నగారిని తీసుకురా !" అన్నారు మాస్టారు.

అలాగే అన్నట్టు తల ఊపింది యామిని.

నాలుగు రోజులు తరువాత యామిని తండ్రి వచ్చారు.

"మీ అమ్మాయి అసలు పాఠాలు వినడంలేదు. ఎప్పుడూ అలా వెనక బెంచీలో కూచుని నిద్రపోతూ ఉంటుంది. ఈ పిల్లకి ఎలా బుద్ధి చెప్పాలో నాకు తెలియడంలేదు" అన్నారు మణ్యం మాస్టారు యామిని తండ్రితో.

క్షణకాలం మౌనం వహించి అన్నాడు యామిని తండ్రి- "మాస్టారూ! మా అమ్మాయికి బుద్ధి రావడానికి ఒక్క మార్గం ఉంది" అని.

ఏమిటన్నట్టు చూశారు మాస్టారు.

"మా అమ్మాయి పక్క అమ్మాయిని బాగా కొట్టండి. అప్పుడు మా అమ్మాయికి బుద్ధి వస్తుంది."

మాస్టారి నోట మాట రాలేదు.

"సారీ. ఇందాకా మీ అమ్మాయి పక్క అమ్మాయి స్పందన వాళ్ళ నాన్నగారు కూడా వచ్చి ఇదే అన్నారు. అందుచేత నేను ఇప్పుడే అనుకుంటున్నాను మీ అమ్మాయిని ఇవాళ బాగా కొడదామని."

యామిని తండ్రి కన్నులలో ఎర్రజీరలు లేచాయి.

మాస్టారి పెదవుల మీద చిరుదరహాసం వెలిగింది.

ఇద్దరి మధ్యా కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా దొర్లాయి.

"ఇంతకీ మీ రేం ఉద్యోగం చేస్తున్నారు?" మాస్టారు నెమ్మదిగా ప్రశ్నించారు.

"సబ్‌ఇన్‌స్పెక్టర్ని !"

"ఐ సీ !"

"ఒక్క మాట ! స్పందన నాన్నగారు డి. ఎస్. పి."

అంతే !

యామిని తండ్రి స్ట్రెయిట్‌గా నిలబడి సెల్యూట్ చేశాడు; అప్పుడే అక్కడకు వచ్చిన స్పందన నానగార్ని చూసి.

వీళ్ళిద్దర్నీ చూసి గుంభనగా నవ్వుకున్నారు మాస్టారు. ★


ఓం శ్రీ మాత్రే నమః

## ప్రజలకు అరుదైన శుభవార్త

శ్రీ కంచి జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతి స్వామిగళ్ తిరుమురుగ కృపానందవరియార్ మరియు అనేక మహనీయుల ఆశీస్సులతో ఈ క్రింది పూజా యంత్రములు నవశక్తి నిలయముచే తయారు చేయబడినవి.

| క్ర.నం. | యంత్రాల పేర్లు | ధర రూ. | క్ర.నం. | యంత్రాల పేర్లు | ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ మహామేరు పంచలోహం 16×16, 10×10 సెం.మీ. | నేరుగా | 21. | సర్వజనమన ధనాకర్షణం 16×16 సెం.మీ. | 125/- |
| 2. | శ్రీ మహామేరు పంచలోహం 6×6 సెం.మీ. | 500/- | 22. | నవగ్రహ యంత్రాలు (9 నెంబర్లు) 1 సెట్ | 125/- |
| 3. | శ్రీ మహామేరు పంచలోహం 4 1/2× 4 1/2 సెం.మీ. | 300/- | 23. | స్వర్ణాకర్షణ భైరవార్ | 125/- |
| 4. | మహాగణపతి | 125/- | 24. | దశమహావిద్య 10 యంత్రాలు | నేరుగా |
| 5. | పీఠాకారం శ్రీచక్రం 42×42 సెం.మీ. | నేరుగా | 25. | డాలర్-కన్ను-దృష్టి ఒకవైపు, సుదర్శనం మరొకవైపు | 60/- |
| 6. | పీఠాకారం శ్రీచక్రం 32×32 సెం.మీ. | నేరుగా | 26. | డాలర్-కామాక్షి ఒకవైపు, శ్రీచక్ర మరొకవైపు | 60/- |
| 7. | శ్రీ మహాసుదర్శనం 16×16 సెం.మీ. | 500/- | 27. | డాలర్-కామాక్షి ఒకవైపు, ధనాకర్షణ మరొకవైపు | 60/- |
| 8. | శ్రీ మహా సరస్వతి యంత్రం | 125/- | 28. | మాంగల్యభాగ్యం | 60/- |
| 9. | శ్రీచక్రం | 125/- | 29. | వివాహప్రాప్తి డాలర్ | 60/- |
| 10. | పరమశివ | 125/- | 30. | సన్నిధానంతో అయ్యప్ప డాలర్ | 60/- |
| 11. | 'చిదంబరం 51" యంత్రం | 125/- | 31. | లక్ష్మీపీఠంతో శ్రీచక్రం | 60/- |
| 12. | దక్షిణామూర్తి | 125/- | 32. | శ్రీ మురుగన్ ఆకర్షణ డాలర్ | 45/- |
| 13. | అన్నపూర్ణ | 125/- | 33. | శ్రీదేవి కరుమారి అమ్మన్ కవచ్ | 11/- |
| 14. | సుబ్రమణ్యార్ | 125/- | 34. | ఇతర డాలర్లు- ఒక్కొక్కటి | 60/- |
| 15. | మహావిష్ణు | 125/- | 35. | గ్రహంతో నవగ్రహ డాలర్ | 60/- |
| 16. | సుదర్శనం | 125/- | 36. | స్త్రేష్ట ఐ- దృష్టి యంత్రం | 55/- |
| 17. | నరసింహన్ | 125/- | 37. | ఎలక్ట్రానిక్ బ్యాంగిల్స్ (12 రాశులు) ప్రతిరాశి | 20/- |
| 18. | శ్యామల | 125/- | 38. | స్ఫటిక లింగం, మరకతలింగం, సాలిగ్రామం, పూజకు పంచాయుత్ సెట్, వలంబురిసంగు, బాణలింగం, గృహపూజకు పంచలోహ విగ్రహాలు ఆర్డరుపై అమ్మబడును. | |
| 19. | భువనేశ్వరి | 125/- | | | |
| 20. | ధనాకర్షణం | 125/- | | | |

మావద్ద 108 యంత్రములు కలవు. దేవాలయాలు మరియు గ్రామ దేవతలకు కావల సిన అన్ని యంత్రములును ఒక్కొక్క దాని వెల రూ. 101/- విదేశములకు రూ. 25/- అదనము. ధరల పట్టిక కోరువారు 50 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామకు వ్రాయవలెను. ఇతర యంత్రాలకు సంప్రదించండి.





విశ్వకర్మశ్రీ స్వామీజీ శ్రీ మురుగభూషణం
శ్రీ విద్యా ఉపాసకులు & అధ్యక్షులు, నవశక్తి నిలయము,
153, లాయిడ్స్ రోడ్ (స్టేట్ బ్యాంక్ ఎదుట)
గోపాలపురం, మద్రాసు-600 086
ఫోన్: 472013/841254 (రెసిడెన్స్)

